


నూతన వధూవరులతో ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

## నూతన వధూవరులకు పల్లా ఆశీర్వాదం

జనగామ రూరల్, నవంబర్19: మండలంలోని సిద్దెంకి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు, సొసైటీ డైరెక్టర్ మడిపల్లి సుధాకర్‌గౌడ్ అన్న మడిపల్లి శ్రీనివాస్ గౌడ్-మంజుల కుమారుడు తరుణ్ కుమార్ గౌడ్-కావ్య వివాహం మండలంలోని పసరమడ్లలో ఆదివారం జరిగింది. వివాహానికి జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు జనగామ వీరేందర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ నిమ్మతి మహేందర్ రెడ్డి, పెంబర్తి సర్పంచ్ అంబాల ఆంజనేయులు గౌడ్, ఎంపీటీసీ మైల రవి గౌడ్, యశ్వంతాపూర్ సర్పంచ్ గండి లావణ్య ప్రవీణ్, కొన్నె పీఏసీఎస్ డైరెక్టర్ వేముల లక్ష్మణ్, బీఆర్ఎస్ నాయకులు సోమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బోళ్ల అంజయ్య, సంపత్, మడిపల్లి బాబు, శ్రీనివాస్, నరేశ్, రమేశ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారం కోసం కాంగ్రెస్ మాయమాటలు

- ఆ పార్టీ వస్తే ఐదేళ్లలో ఆరుగురు సీఎంలు..
- సీఎం కేసీఆర్‌కు సరితూగే నాయకులు కాంగ్రెస్‌లో లేరు..
- ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయం
- బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ అభ్యర్థి కడియం శ్రీహరి



స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 19 : కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేస్తున్న ఆరు గ్యారెంటీల సంగతేమిటో గాని వారు అధికారంలోకి వస్తే ఐదేళ్లలో ఆరుగురు సీఎంలు మారుతరని, ఇప్పటికే సుమారు 15 మంది నేనే ముఖ్యమంత్రినవుతానంటూ ప్రచారం చేసుకుంటున్నారని బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ అభ్యర్థి కడియం శ్రీహరి ఎద్దేవా చేశారు. ఆదివారం నియోజకవర్గ కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రణాలిక బద్ధంగా, నిబద్ధతతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్‌కు సరితూగే నాయకుడు కాంగ్రెస్‌లో లేరన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కర్ణాటక మోడల్‌గా తెలంగాణ మారుస్తామంటున్నారని తెలిపారు. కానీ తెలంగాణలో 24 గంటల కరెంటు ఇస్తున్నామని, అసరా పెన్షన్లు రూ.2,016, దివ్యాంగుల పెన్షన్ రూ.4,016 ఇస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కర్ణాటకలో రూ.1100 పెన్షన్ ఇస్తూ వ్యవసాయానికి ఐదు గంటల కరెంటు ఇవ్వడంతో పంటు ఎండిపోతున్నాయని, దీంతో అక్కడ రైతులు ధర్నాలు చేస్తున్నారని శ్రీహరి తెలిపారు. ఇలాంటి పరిస్థితులు తెలంగాణకు అవసరం లేదని కడియం అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అవినీతి, అక్రమాలు పెరుగుతాయని, దోచుకోవడం, దాచుకోవడమే వారి పని అన్నారు. ఆసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్‌పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.

### కాంగ్రెస్ అభ్యర్థిపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తా..

ఇటీవల కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభలో టీ-పీసీసీ అధ్యక్షుడు, స్టేషన్‌ఘన్‌పూర్ కాంగ్రెస్ అభ్యర్థి ఇందిర తనపై చేసిన అసత్య ఆరోపణలపై సాక్ష్యాలతో సహా ఎన్నికల రిటర్నింగ్ అధికారికి, ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు చేయడంతోపాటు లీగల్ నోటీస్‌లు పంపిస్తానని కడియం శ్రీహరి అన్నారు. నా 30 ఏళ్ల రాజకీయ జీవితంలో చిన్న కేసు కూడా లేదన్నారు. తన నామినేషన్‌లోని అఫిడవిట్‌లో తనపై కేసులు ఉన్నట్లు కాంగ్రెస్ అభ్యర్థి ఇందిర పేర్కొన్నారన్నారు. కానీ ఆమెపై చీటింగ్ కేసులు, నమ్మిన వారిని మోసం చేసే తత్వం ఇందిరదని తెలిపారు. ఎన్నికల్లో ఓడిపోతాననే భయంతోపాటు డిపాజిట్ కూడా వస్తదో, రాదోనని ఆందోళనతో నేను అనుచిత వాఖ్యలు చేశానని చెబుతూ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నదని కడియం శ్రీహరి విమర్శించారు. తనకు ముగ్గురు కూతుళ్లు, ఆరు అక్కాచెల్లెల్లు ఉన్నారని, మహిళలు అంటే నాకు అమితమైన ప్రేమతోపాటు వారితో గౌరవంగా ఉంటానని ఆయన పేర్కొన్నారు. ఇందిరను విమర్శించడానికి నా అనుభవం, నా వ్యక్తిత్వం అడ్డు వస్తున్నదన్నారు. చౌకబారు విమర్శలు చేస్తూ ప్రజల నుంచి సానుభూతి పొందాలని ఇందిర చూస్తున్నదని తెలిపారు. ఇందిరకు నిజంగా దళితులపై ప్రేమ ఉంటే ఆస్తులను ఈ నియోజకవర్గ దళిత బిడ్డలకు రాసిఇవ్వాలని, ఆమె రాసిన వెంటనే తన కుటుంబ ఆస్తులను రాసిస్తానని గతంలో సవాల్ విసిరితే స్పందించలేదని, ఇప్పుడు మళ్లీ ఇదే విషయమై సవాల్ విసురుతున్నానని శ్రీహరి అన్నారు. నేను మాదిగ బిడ్డనని ఓటు అడగడం లేదని ఇందిర మాట్లాడుతోందని, నేను దళితుడనని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి ఒక్కరికీ తెలుసునని చెప్పారు. హైదరాబాద్‌లో ఉంటున్న ఇందిర దళితురాలు అని ప్రజలకు తెలియదని, అందుకే ఆమె దళితురాలినని ఓటు అడుగుతున్నదని తెలిపారు. నేను అసలైన మాదిగ బిడ్డను కాబట్టే దళితులకు నాణ్యమైన విద్య అందాలనే ధ్యేయంతో రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశామన్నారు. కడియం ఫౌండేషన్ ద్వారా అనేక సేవలందిస్తున్నానని ఆయన వివరించారు. ఈ సమావేశంలో జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భువనగిరి ఆరోగ్యం, ఆప్కో మాజీ చైర్మన్ వన్నాల శ్రీరాములు, ఎంపీపీ కందుల రేఖాగట్టయ్య, శ్రీరాములు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి, బెలిదె వెంకన్న, రాజేశ్ నాయక్, పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్, రాష్ట్ర నాయకులు భువనగిరి రవీందర్, చేపూరి వినోద్, సర్పంచ్‌లు తాటికొండ సురేశ్, నగరబోయిన మణెమ్మా యాదగిరి, పోగుల సారంగపాణి, ఎంపీటీసీలు రజాక్ యాదవ్, గుర్రం రాజు, నెలమంచి శైలజాఅజయ్ రెడ్డి, రైతు బంధు సమితి సభ్యులు రాపోలు మధుసూదన్‌రెడ్డి, తోట వెంకన్న, కూడామాజీ డైరెక్టర్ ఆకుల కుమార్, నాయకులు గట్టు రమేశ్, అక్కనపల్లి బాలరాజు, కడియం యువసేన సభ్యులు ఎల్మకంటి నాగరాజు, జీడి ప్రసాద్, ఇల్లందుల విజయ్, వెంకటేశ్ నాయక్, సింగపురం జగన్, పల్లె రవి, మంద రాజు, సట్ల సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం

### ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు



అంకుషాపుర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

తరిగొప్పుల, నవంబర్ 19: సబ్బండవర్గాల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయమని, ఇందుకనుగుణంగానే పాలన అందిస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు అంకుషాపూర్, సోలిపురం, అబ్దుల్‌నాగారం, బొత్తలపర్రె, బొత్తగట్టునాగారం, నర్సాపూర్, మరియపురం, కొత్తతండా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే సీఎం కేసీఆర్‌కు సన్నిహితుడైన పల్లా రాజేశ్వర్‌రెడ్డిని జనగామ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిపినందున భారీ మెజార్టీతో గెలిపించాలని జగన్మోహన్‌రెడ్డి ప్రజలను కోరారు. కారు గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జొన్నగోని సుదర్శన్‌గౌడ్, ముద్దసాని వెంకట్‌రెడ్డి, చెన్నూరి సంజీవ, తెలంగాణ సీడ్స్ మాజీ డైరెక్టర్ అర్జుల సంపత్‌రెడ్డి, చేర్యాల మార్కెట్ డైరెక్టర్ వంగ రామరాజు గౌడ్, సర్పంచ్‌లు దామెర ప్రభుదాస్, బీరెడ్డి జార్జిరెడ్డి, అర్జుల రమ, ముక్కెర బుచ్చిరాజ్ యాదవ్, భూక్యా కమల, అమిరిశెట్టి వీరేందర్, అధికార ప్రతినిధి చిలివేరు లింగం, బీఆర్ఎస్ మండల కోఆర్డినేటర్ జొన్నగోని కిష్టయ్య గౌడ్, మండల నాయకులు తాళ్లపల్లి రాజేశ్వర్ గౌడ్, అంకం రాజారాం, పోషయ్య గౌడ్, భూస యాదయ్య, సాయిల్ల రాజు, పోగల తార, తాళ్లపల్లి శోభ, నాగపురి చంద్రకళ, సుశీలమ్మ, యూత్ అధ్యక్షుడు మాల్యాల సుధీర్ పాల్గొన్నారు.

### రూ. 26 వేల మద్యం పట్టివేత

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 19 : ఎన్నికల కోడ్ నేపథ్యంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో రోజువారీ తనిఖీల్లో భాగంగా డివిజన్ కేంద్రంలోని బస్టాండు సమీపంలో ఆదివారం వాహనాల తనిఖీ చేపట్టారు. మండలంలోని చాగల్ గ్రామానికి చెందిన షాడ తిరుపతి ద్విచక్రవాహనంపై అక్రమంగా రూ.26 వేల విలువైన మద్యంను తరలిస్తుండగా ఎస్సై నరేశ్, పోలీస్ సిబ్బంది కలిసి పట్టుకున్నారని సీఐ భాస్కర్‌రావు తెలిపారు. మద్యంతోపాటు, బైక్‌ను స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. తిరుపతిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్సై నరేశ్, కానిస్టేబుళ్లు శ్రీనివాస్ రావు, దస్తగిరి, రాంబాబు పాల్గొన్నారు.



మద్యాన్ని చూపుతున్న పోలీసులు

# కడియం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక



బీఆర్ఎస్‌లో చేరిన డాక్టర్లు అంబటి కిషన్ రాజు, అంబటి కార్తీక్ రాజు

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 19 : ప్రజల కోసం అంకితభావంతో సేవ చేసే బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థి కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని డాక్టర్లు తెలిపారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో విజయాన్ని అందించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ మేరకు మండల కేంద్రానికి డాక్టర్ అంబటి కిషన్ రాజు, ప్రముఖ దంత వైద్యుడు అంబటి కార్తీక్ రాజుతోపాటు సుమారు 80 మంది ఆదివారం ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని రోల్ మోడల్‌గా కేసీఆర్ తీర్చిదిద్దారని అన్నారు. అభివృద్ధితో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అన్ని వర్గాల ప్రజలను ఆ దుకుంటున్నారని వారు వివరించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించాని కోరా రు. ఈ కార్యక్రమంలో పొదల రాజేశ్, బొ మ్మగల్ల విక్రమ్, వినయ్, క్రాంతికుమార్, విజయ్, అఖిల్, రత్నాకర్, ప్రవీణ్, విశాల్, జీడి మహేశ్, యశ్వంత్, రోహిత్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్
SepTeK For All Your Septic Tank Needs
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

WANTED
jobs Apply Now!
★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

REAL ESTATE

★ రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడి పెట్టడం ద్వారా ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. యాదగిరిగుట్టలో లగ్జరీ సూట్ ప్లాట్స్ కేవలం 26 లక్షలకే లాంచింగ్ ఆఫర్లో కలవు. సంప్ర|| సెల్: 9381128358
NTK-316683

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

CHANGE OF NAME
★ I, LAXMI MADIREDDY, R/o. H No. 6-3-131, BRAHMIN WADA, HANUMAKONDA-506001,T.S. Changed My Name As LAKSHMI MADIREDDY W/o. SAMMIREDDY MADIREDDY
NT-313016

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565